డిబిఒడి.బిసి.నెం. 55/09.07.007/2001-02

జనవరి 01, 2002

వాణిజ్య బ్యాంకులన్నిటికీ

(ఆర్ఆర్బిలు మినహా)

మహాశయా,

**చట్టబద్ధమైన వారసులకు/హక్కుదారులకు మృతఖాతాదారుల ఆస్తుల విడుదల**

మార్చి 14, 2000 నాటి మా సర్క్యులర్ డిబిఒడి. బిసి. నం. 148/09-07.007/1999-2000ప్రకారం, మృత ఖాతాదారుల క్రెడిట్లో ఉన్నమొత్తం రూ. 25,000/-లకు మించనట్లయితే, చట్టబద్ధమైన వారసుల నుంచి వారసత్వ ధ్రువపత్రం కోసం పట్టుబట్టకూడదని బ్యాంకులకు తెలియజేయడమైనది. డిసెంబర్06, 2000 నాటి మా సర్క్యులర్ డిబిఒడి. నం.బిసి.56/09.07.07/2000-01లో కొన్ని రక్షణలను నిర్ణయించడమైనది. వాటి ప్రకారం, కింది సందర్భాలలో, మృత డిపాజిట్దారు చట్టబద్ధమైన వారసుల నుంచి వారసత్వ ధ్రువపత్రాన్ని బ్యాంకులు కోరవచ్చు.

i) వివాదాలుండటం, బ్యాంకుకు పరిహారాన్ని ఇండెమ్నిఫై చేయటంలో చట్టబద్ధవారసులందరూ ఒకటికాకపోవడం.

ii) డిపాజిట్ దారులకు చెందిన ఏకైక చట్టబద్ధ వారసులు అనే విషయం మీద హక్కుదారు/ల నిజాయితీ గురించి బ్యాంకుకు న్యాయమైన అనుమానం ఉండటం.

2. బ్యాంకుల రక్షణలో ఉంచిన వస్తువులు, ఋణాలకోసం ఉంచిన సెక్యూరిటీలలో ఋణాలకు సర్దుబాటు తరవాత ఏవైనా మిగిలి ఉంటే, ఆ సెక్యూరిటీల వంటి మృత ఖాతాదారులు ఇతర ఆస్తులకు సంబంధించిన క్లెయిమ్ల పరిష్కారానికి కూడా ఇదే సూత్రాన్ని వర్తింపజేయాలని బ్యాంకులు మాకు విజ్ఞప్తి చేస్తున్నాయి.

3. భారతీయ బ్యాంకుల అసోసియేషన్ (ఐబిఏ) తో సంప్రదించి, బ్యాంకుల విజ్ఞప్తిని మేము పరిశీలించి, డిసెంబర్ 06, 2000వ తేదీ నాటి మా సర్క్యులర్లో సూచించిన రక్షణలకు లోబడి, మృత ఖాతాదారులకు చెందిన ఇతర ఆస్తుల విడుదల నిమిత్తం చట్టబద్ధమైన ప్రాతినిధ్యం గురించి పట్టుబట్టవద్దని బ్యాంకులకు తెలియజేయడమైనది.

4. ఈ లేఖ ముట్టినట్లు తెలియజేయండి.

మీ విధేయుడు

(కె.ఎన్.రుపాని)

డిప్యూటీ జనరల్ మేనేజర్